RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

సోమవారం 10 నవంబర్ 2025

quicktodaynews.com



### నూతనగా ఎన్నికైన

## బీసీ జేఏసీ చైర్మన్ ను సన్మానించిన

### ఎస్సీ ఎస్టీ రాష్ట్ర అధ్యక్షులు కట్టల శివకుమార్

**నల్గొండ నవంబర్ 09 (క్విక్ టుడే న్యూస్)**



నలగొండ జిల్లా టిఎన్జీవో భవనం నందు నల్గొండ జిల్లా బీసీ జేఏసీ చైర్మన్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మునాస ప్రసన్న కుమార్ ను ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ ప్రసన్న కుమార్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ కొంపెల్లి బిక్షపతి మరియు జిల్లా అధ్యక్షులు ఎండి జాన్ మియా భాయ్ సంఘం గౌరవ సలహాదారులు కందుల విజయ్ కుమార్ సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జనార్దన్ గౌడ్ పందుల సైదులు ఖదీర్ కర్ణాటక యాదగిరి రాష్ట్ర కోఆర్డినేటర్ బాకీ తరుణ్ జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల లింగస్వామి జిల్లా కోఆర్డినేటర్ వినోద్ చారి డివిజన్ అధ్యక్షులు ఈగల సూర్య కట్టెల మహేష్ జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న మల్లేష్ యాదవ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

### సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో

## దుప్పట్లు, పులిహోర, స్వీట్లు, పంపిణీ



**నార్కట్ పల్లి, నవంబర్ 9 ( క్విక్ టుడే న్యూస్) ):**

మండల కేంద్రంలోని వైయస్సార్ కాలనీ లో ఆదివారం శ్రీ సత్యసాయి సేవా సంస్థ ,మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి ,ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాలనీవాసులకు దుప్పట్లు, పులిహోర,సీట్ డబ్బాలు, వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి వెంకన్న, యానాల రా%శీ% రెడ్డి, వేముల వెంకన్న, ఎస్.కె సమాదు, బోడ శంకర్, సూరబోయిన ప్రసాదు, గొలుసుల చందు, సేవా సంస్థ కమిటీ మెంబర్స్ చందా నాగలక్ష్మి, మేడిశెట్టి ఝాన్సీ, జ్యోతి, స్కందల్లా నాగలక్ష్మి, జానమ్మ, చిలువేరు అనిల్ కుమార్, సాయి తేజ, మేడిశెట్టి అంజయ్య, మండల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా దీపక్ రెడ్డిని

## భారీ మెజారిటీతో గెలిపించండి

### -బిజెపి సీనియర్ నాయకులు పాలకుర్తి శేషగిరిరావు

**మేడిపల్లి, నవంబర్ 9 (క్విక్ టుడే న్యూస్):**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న లంకల దీపక్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి సీనియర్ నాయకులు పాలకుర్తి శేషగిరిరావు ప్రజలను కోరారు. దేశ భద్రత,ఆర్థిక సుస్థిరత, ఆర్థిక అభివృద్ధికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పాటుపడుతుందని, అందులో భాగంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషి గణనీయమని తెలుపుతూ, తెలంగాణలో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల మాయాజాలం,మాటలు గారెడి తప్ప మరొకటి లేదని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం బిజెపితోనే సాధ్యమని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ప్రజలందరూ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న లంకల దీపక్ రెడ్డికి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాలకుర్తి శేషగిరిరావు రావు ఈ సందర్భంగా కోరారు.

### ఈనెల 12 నుంచి ఉత్తరాంధ్ర

## జిల్లాలలో డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి పర్యటన



**ఉమ్మడి విశాఖ జిల్లా ప్రతినిధి (క్విక్ టుడే న్యూస్):**

ఈనెల నవంబర్ 12 నుండి 14 వరకు. మాజీ శాసనసభ్యులు. ఏపీ టీడీపీ అధికార ప్రతినిధి.ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్మన్. డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ఎస్సీ కార్పొరేషన్ సమీక్ష సమావేశం. ప్రజా సమస్యలపై అర్జీలు తీసుకోవడం జరుగుతుంది. తదితర సమస్యలపై చర్చడం జరుగుతుంది. కాబట్టి పరవాడ మండలంలో ఉన్న దళితులందరూ పాల్గొనాలని అనకాపల్లి జిల్లా దళిత సేన ప్రధాన కార్యదర్శి ఈతలపాక. అప్పలరాజు కోరారు.

## హాస్టల్లో పరిశుభ్రత, "పట్టించుకోని అధికారులు"...?

### ఎస్సీ ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తుపై అధికారులకు ప్రజా ప్రతినిధులు కు చిత్తశుద్ధి లేదు

### కర్నె రవి

**పినపాక ఆర్ సీ నవంబర్ 9, క్విక్ టు డే న్యూస్..**

సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ పోస్ట్ మెట్రిక్ ఎస్టీ బాయ్స్ హాస్టల్ లో శుభ్రత, పరిశుభ్రత కార్యక్రమం లో భాగంగా ఆదివారం ఉదయం మణుగూరు సామాజిక సేవ కార్యకర్త ప్రముఖ న్యాయవాది కర్నె రవి ఆధ్వర్యంలో విద్యార్థుల సహకారంతోహాస్టల్ ఆవరణలో ఉన్న పిచ్చి చెట్లు, చెత్తతాచెదారం శ్రమదానంతో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనిరుపేద విద్యార్థులు చదువుకునే హాస్టల్ పరిశుభ్రతపై అధికారులు కు శ్రద్ధా లేదని, పేద దళిత గిరిజన వర్గాల విద్యార్థులకు అందుబాటులో ఉండాల్సిన వసతులు ఏవి కూడా కల్పించకుండా, హాస్టలను అపరిశుభ్రంగా ఉంచుతున్నప్పటికీ.. వాటిని బాగు చేయించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా ఆరోపించారు.

సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ పోస్ట్ మెట్రిక్ ఎస్టీ బాయ్స్ హాస్టల్ లో శుభ్రత%-%పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు, హాస్టల్ పరిశుభ్రంగా ఉంచే విధంగా విద్యార్థులతో కలిసి బాత్రూంలో ఉండే చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించారు. అధికారులు హాస్టల్ వార్డెన్లు ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు కూడా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మంచి వాతావరణాన్ని కల్పించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే ఈ విషయమై నిర్లక్ష్యం చేయకుండా, నియోజకవర్గంలోని అన్ని హాస్టల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించి, పరిశుభ్రతతో పాటించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అదే విధంగా హాస్టల్ లో ఉండే విద్యార్థిని విద్యార్థులు, ప్లాస్టిక్ తో ఉండే షాంపూ, సబ్బులను బాత్రూం లో వేయకుండా జాగ్రత్తగా పడాలని పేర్కొన్నారు. బాత్రూం వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోతున్నాయని, ఈ వ్యర్థాలు వల్ల పర్యావరణానికి హాని జరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు న్యాయవాది నాగార్జున రెడ్డి, బండి జగదీష్ హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





### సీఎం సహాయనిధి చెక్కులను

## అందజేసిన గడ్డం అనూప్ రెడ్డి

**కనగల్ నవంబర్ 09 (క్విక్ టుడే న్యూస్)**

ఈ రోజు జి.యడవల్లి లోని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సిఫార్సుతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చెసిన కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం అనూప్ రెడ్డి ఈ సందర్భంగా అనూప్ రెడ్డి మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్నా నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు,పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పర్సనబోయిన రామకృష్ణ , శివదుర్గ ఫౌండేషన్ చైర్మన్ పర్సనబోయిన వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గౌని నరేష్ , కట్ట వెంకటేశం, కానుగు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు పనులు చేపట్టాలని ర్యాలీ

### బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాజుల చంద్రశేఖర్

**రాజేంద్రనగర్- ప్రతినిధి, నవంబర్ 09**

బండ్లగూడ జాగిరి మున్సిపల్ కార్పొరేషన్ హెచ్ పి పెట్రోల్ పంపు నుండి కిస్మత్పూర్ వరకు ఐదు సంవత్సరాల క్రితమే మంజూరైన 100 ఫీట్ రోడ్డు పనులను తక్షణం ప్రారంబించాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాజుల చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఈరోడ్డు పనులు ప్రారంబించాలని స్థానికులు కిస్మత్పూర్ నుంచి హెచ్ పి పెట్రోల్ పంపు ర్యాలీ చేపట్టారు.ఎమ్మెల్యేకి కమిషనర్ కి తక్షణమే 100 ఫీట్ రోడ్డు పనులు చేపట్టాలని కోరారు.ఐదేళ్ల క్రితమే మంజూరైన ఇప్పటికీ రోడ్డు పనులు చేపట్టలేదని స్థానికులు ప్రశ్నించారు. ఈసందర్భంగా గాజుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.....ఈ రోడ్డు చాలా వరకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నరన్నారు. రోడ్లు పనులు చేపట్టాలని ఈ ర్యాలి చేపట్టారన్నారు. ముఖ్యంగా మొన్న చేవెళ్ల మిర్జాగూడ వద్ద జరిగిన రోడ్డ ప్రమాదంలో 19 మంది చనిపోయిన ఘటన తీవ్ దిగ్భ్రాభ్రుతికి గురి చేసిందన్నారు. అది ఘటన చూసిన ప్రజలకు నిద్ర కూడా పట్టట్లేదు.ఈ రోడ్డు కూడా చాలా ఇరుకుగా ఘోరంగా ఉందన్నారు. దీంతో కాలనీ వాసులు, అపార్ట్మెంట్ వాసుల్లో చాలా వరకు ఆందోళన చెందుతున్నరన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కమిషనర్ స్పందించి ఈ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలన్నారు. ఈ ర్యాలీలో




శ్రీనివాసరెడ్డి, కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ గాయత్రి కాలనీ నరేందర్, విద్యార్థులు, భాస్కర్ రెడ్డి, సుందర్, మసూద్,శ్రీనివాసరెడ్డి జనరల్ సెక్రెటరీ గాయత్రి కాలనీ నరేందర్, విద్యార్థులు, భాస్కర్ రెడ్డి,కాలనీవాసులు, బండ్ల గూడ, కిస్మత్పూర్ ప్రజలు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణంలో పిచ్చి కుక్కల ఆరాచకం

### రోగులు, బైక్దారులపై దాడులు.

### చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

**సూర్యాపేట,ప్రతినిధి నవంబర్ 09**

సూర్యాపేట పట్టణంలోని పలు వీధులలో పిచ్చి కుక్కల హావాభావాలు స్థానికులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. పల్లె ప్రాంతాల నుంచి పట్టణంలోని ఆసుపత్రులకు చికిత్స కోసం వచ్చే రోగులపై, అలాగే బైక్పై ప్రయాణిస్తున్న వ్యక్తులపై ఈ కుక్కలు దాడి చేస్తున్న ఘటనలు వరుసగా చోటుచేసు కుంటు న్నాయి. ఈ పరిస్థితి నేపథ్యంలో విద్యానగర్ కాలనీ వాసులు మరియు ఆసుపత్రులకు వచ్చే ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పిచ్చి కుక్కల బెడదను అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూర్యాపేట మున్సిపల్ అధికారులను వారు కోరారు.ప్రజల ప్రాణ భద్రత కోసం తక్షణమే కుక్కల నియంత్రణ దళాన్ని రంగంలోకి దింపి, పరిస్థితిని అదుపులోకి తేవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

